## కల్లూరు ఆర్డీవోగా శ్రీనివాస్

కల్లూరు, ఫిబ్రవరి 28: కల్లూరు ఆర్డీవో అశోకచక్రవర్తి నారాయణఖేడ్‌కు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో పరకాల ఆర్డీవో కె.శ్రీనివాస్ ఇక్కడికి బదిలీ అయ్యారు. బుధవారం ఆయన కల్లూరులోని ఆర్డీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆర్డీవోకు పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## పల్లె దవాఖానకు కుర్చీల వితరణ

కొణిజర్ల, ఫిబ్రవరి 28: తుమ్మలపల్లి పల్లె దవాఖానకు బుధవారం పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పరిశ పుల్లయ్య 15 కుర్చీలను వితరణగా అందజేశారు. వైద్యాధికారి కిన్నెర రాజేష్, మాజీ సర్పంచ్ రేణుక పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 28: అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని పిండిప్రోలు గ్రామ రైతు కుమ్మరి గురవయ్య(30) పదికరాల భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేశాడు. కాలం కలిసిరాక పంటలు దెబ్బతిన్నాయి. అప్పులు తీర్చలేకపోయాడు. దీంతో గురవయ్య, ఆయన భార్య కవిత మధ్య గొడవలు మొదలయ్యాయి. ఈ మనోవేదనతో అతడు బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలున్నారు. కుటుంబీకుల ఫిర్యాదుతో కేసు నమోదైంది.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మల్లిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యామన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **ఇస్రావత్ స్వప్న**, W/o : **శరత్ కుమార్, వయస్సు** : 26 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : మహ్మదాపురం గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం జిల్లా, అశ్వారావుపేట రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్‌రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్ (లోగా ఖమ్మం అర్బన్ మండలం) రఘునాథపాలెం మండలం, కోయచలక గ్రామపంచాయితీ పరిధిలో గల కోయచలక రెవిన్యూ గ్రామసర్వే నెంబరు 35/8/2 మిం.లే. ఏ వార్డునకు మరియు ఏ బ్లకునగకు చెందనటువంటి ప్లాటు నెం.570, **డాక్యుమెంట్ నెం. 4809/2016**, విస్తీర్ణము 111-11 చ॥గ॥ మరియు ప్లాటు నెంబరు : 571, విస్తీర్ణము :111-11 చ॥గ॥ వెరశి మొత్తం విస్తీర్ణము : 222-22 చ॥గ॥ లేక తత్సమానం 185-79చ॥మీ॥ గల విక్రయాస్తినకు హద్దులు : **తూర్పు**: ప్లాటు నెంబరు : 553 మరియు 554, **పడమర** : 25 అడుగుల వెడల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 569, **దక్షిణము** : ప్లాటు నెం. 572

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/S Shriram Finance Ltd, Kallur Branch Rep. by its Branch Manager it is stated that Smt. **Krishna Santhi Manvitha,** W/o. Naga Viswava Dilip, Aged :27Years, **Occ :** House Wife, **R/o.** Gunnepalli Village, Dammapeta Mandal, Bhadradri Kothagudem District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 3 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

**PROPERTY TO BE MORTGAGED**

Vacant house site to an extent of 363 Sq.yards bearing Sy.No. 133/1/1/99/2/1/2/1/1/1/1/1/1/1/1, situated at Gangaram village, Gangaram GP Bethupalli Revenue Village, Sathupalli Mandal, Khammam District bounded by : **EAST**: 40 feet width road-66 feet, **SOUTH :** 100 feet width road-49.6 feet, **WEST:** Place of Thati Venkateswar Rao- 66 feet, **NORTH :** Place of Gundu Uma Maheswar Rao- 49.5 feet.

**PALIVELA GANESH BABU**
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem
Dt :28.02.2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**WANTED**

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.

NT-319443-All

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# అభివృద్ధిలో పాలేరుకు తొలి ప్రాధాన్యం

## మంత్రి పొంగులేటి

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 28: అభివృద్ధిలో, ప్రభుత్వ పథకాల అమలులో పాలేరు నియోజకవర్గానికి తొలి ప్రాధాన్యం ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. మండలంలోని వెంకటగిరి గ్రామంలో గ్రీన్ ఫీల్డ్ స్టేడియం, 59వ డివిజన్ దానవాయిగూడెంలో సీసీ రోడ్లు, సైడ్ కాల్వలకు బుధవారం శుంకుస్థాపన చేశారు. అనంతరం, వెంకటగిరి గ్రామంలో కలెక్టర్ వీపీ గౌతమ్, అదనపు కలెక్టర్ మధుసూధన్ నాయక్‌తో కలిసి కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. వెంకటగిరి గ్రామంలోని ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక రీతిలో గ్రీన్ ఫీల్డ్ స్టేడియం త్వరలోనే సిద్ధమవుతుందని అన్నారు. దీనికి అనుబంధంగా వసతి గృహం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ స్టేడియం ద్వారా గ్రామీణ క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. పాలేరును ప్రగతి పథంలో నిలపడమే తన ప్రధాన ఆశయమని అన్నారు. వారంలో ఒక రోజు అందరినీ కలుసుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తానన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి, ఎంపీపీ బెల్లం ఉమ, కార్పొరేటర్ లలిత, ఎంపీడీవో ఎస్.కుమార్, నాయకులు తుంబూరి దయాకర్ రెడ్డి, స్వర్ణకుమారి, బొర్రా రాజశేఖర్, బైరు హరి నాథబాబు, వెంకటనారాయణ, కళ్లెం వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### సమస్యలపై వెంటనే స్పందించాలి

కూసుమంచి, ఫిబ్రవరి 28: ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలని, పనులను వాయిదా వేయవద్దని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులను మంత్రి పొంగులేటి కోరారు. ఆయన బుధవారం కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ పుష్పలత, డీఈ మురళీకృష్ణ, జేఈ రంజిత్ రెడ్డిని ఆదేశించారు. బోటిమీద తండాలో మంచినీటి సమస్యను మూడు రోజుల్లో పరిష్కరించాలన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారంపై ఆ శాఖ ఎస్ఈ సురేందర్, డీఈ నాగేశ్వరరావు, ఏడీఈ కోక్యానాయక్‌తో మాట్లాడారు. రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని జేసీ మధుసూధన్ నాయక్‌తో చెప్పారు. కూసుమంచి మండలానికి చెందిన 19 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులు ఇచ్చారు. కూసుమంచి గణపేశ్వరాలయం, రూరల్‌లోని తీర్థాల సంగమేశ్వరాలయంలో వచ్చే నెల 8న జరిగే శివరాత్రి మహోత్సవ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు.

### మంత్రిని కలిసిన డీఎస్సీ సెలెక్టెడ్ అభ్యర్థులు

2008 డీఎస్సీ సెలెక్టెడ్ బీఈడీ అభ్యర్థులు బుధవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. తాము ఉద్యోగం కోసం గత 15 సంవత్సరాలుగా పోరాటం సాగిస్తున్నామని అన్నారు. తమకు ఉద్యోగాలు ఇవ్వాలని హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినట్లు చెప్పారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.

### మంత్రిని కలిసిన ఏసీపీలు

కూసుమంచి, ఫిబ్రవరి 28: రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఖమ్మం రూరల్ ఏసీపీ బి.తిరుపతి రెడ్డి, మణుగూరు ఏసీపీ వి.రవీందర్ రెడ్డి బుధవారం కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.

## పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి

బోనకల్లు, ఫిబ్రవరి 28: మార్చి 3 నుంచి 5వ తేదీ వరకు జరిగే పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తయినట్లు వైద్యాధికారి డాక్టర్ స్రవంతి చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల టాస్క్‌ఫోర్స్ సమావేశంలో మాట్లాడారు. 22 గ్రామాల్లో 29 బూత్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, సీహెచ్‌వో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ స్రవంతి

పెనుబల్లి, ఫిబ్రవరి 28: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో అన్నపూర్ణ అధ్యక్షతన 3న జరిగే పల్స్‌పోలియోపై టాస్క్‌ఫోర్స్ సమావేశం జరిగింది. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ కిరణ్‌కుమార్ పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో మేహరున్నిస్సాబేగం, హెచ్‌ఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ధ్వజ స్తంభ ప్రతిష్ఠ

కూసుమంచి, ఫిబ్రవరి 28: మండలంలోని వల్లాపురం-జక్కేపల్లి మధ్యగల బాలకోటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ధ్వజ స్తంభ ప్రతిష్ఠ వేడుకను ప్రధాన అర్చకులు ఇంగువ ప్రసాదశర్మ నిర్వహించారు. భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

ఆలయంలో ధ్వజ స్తంభ ప్రతిష్ఠ

## నేడు పుస్తకావిష్కరణ

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 28 : ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూదాత శ్రీ రామభక్త గెంటేల నారాయణరావు సంగ్రహ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ సభ గురువారం ఖమ్మంలో జరుగుతుందని ఆయన మనుమరాలు శివ చైతన్య ట్రస్ట్ చైర్మన్ కొలిపాక అన్నపూర్ణ తెలిపారు. బుధవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ శ్రీ రామభక్త గెంటేల నారాయణరావు త్యాగనిరతి, జీవిత చరిత్ర నేటితరానికి తెలియజేయడానికే ఈ ప్రయత్నమన్నారు. కార్యక్రమానికి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు రానున్నారని వెల్లడించారు.

**ప్రకటన**

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం -2 బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యామన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బ్రహ్మదౌతు నాగ అర్చన**, D/o: **పాపారావు, వృత్తి**: విద్యార్థి, **వయస్సు** : 24సం॥లు, **నివాసం** : 23,24 ఏరియా, రొంపెడు, ఇల్లందు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

**షెడ్యూలు ఆస్తి** : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, మరియు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా ప్రజాపరిషత్, చింతకాని మండలం, పందిళ్ళపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని పందిళ్ళపల్లి రెన్యూ గ్రామ సర్వే నెంబరు :65/అ, మిం.లే. ప్లాటే నెం. 9, విస్తీర్ణము : 200.00 చ॥గ॥ **డాక్యుమెంట్ నెం. 5197/2020** మరియు ప్లాటు నెం. 9/A, విస్తీర్ణము 28-33చ॥గ॥ వెరశి ఏక ఖండముగా గల మొత్తం విస్తీర్ణము : 228-33 చ॥గ॥ లేక తత్సమానం : 190-91 చ॥మీ॥గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు**: 30 అడుగుల వెల్పు గల ప్రపోజుడ్ రోడ్డు, **పడమర** : ప్లాటు నెం. 8 మరియుఉ 8/A, **ఉత్తరం** : ప్లాటు నెం. 10, **దక్షిణము** : కొదుమూరు హేమాద్రి గారు విక్రయించిన ప్లాటు.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

## పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

మామిళ్లగేడెం, ఫిబ్రవరి 28: ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షలు ముగిసే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని సీపీ సునీల్‌దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కేంద్రాల పరిధిలో 200 మీటర్లలోపు ఎలాంటి సభలు నిర్వహించొద్దని హెచ్చరించారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పక్కాగా విజిబుల్ పోలీసింగ్

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 28: చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాలను కట్టడి చేసేందుకు పోలీసులు పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృత తనిఖీలు చేస్తున్నారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారితో పాటు ర్యాష్ డ్రైవింగ్ చేసి వారిపై, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిపైనా కేసులు నమోదు చేస్తున్నారు. రెండు నెలల్లో మొత్తం 4,822 పిటీ కేసులు నమోదు చేశారు. 1,014 కేసుల్లో కోర్టు జరిమానా విధించింది.

## రేపటి నుంచి జీరో బిల్స్ ఇస్తాం

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 28: తెల్లరేషన్‌కార్డు ఉన్న విద్యుత్ వినియోగదారులకు శుక్రవారం నుంచి గృహజ్యోతి అమలులో భాగంగా జీరో బిల్స్ అందిస్తామని ఆ శాఖ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఒకవేళ దరఖాస్తు పెండింగులో ఉంటే పరిశీలన అయ్యే వరకు బిల్ వసూలుపై అధికారులు ఇబ్బంది పెట్టరన్నారు.

## పాఠశాలల్లో సైన్స్ దినోత్సవం

చింతకాని, ఫిబ్రవరి 28: మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో బుధవారం సర్ సీవీ రామన్ జయంతి వేడుకలు (సైన్స్ దినోత్సవం) జరిగాయి. విద్యార్థులు సైన్స్ నమూనాలు, ఆకృతులను ఏర్పాటు చేశారు. నమూనాల ప్రదర్శన, వ్యాస రచన, క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. కాంప్లెక్స్ హెచ్ ఎంలు బీవీ శర్మ, శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం : ప్రదర్శనగా ఉంచిన సైన్స్ ప్రాజెక్టులు

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 28: మండలంలోని రేమిడిచర్ల ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకలో మాజీ సర్పంచ్ పురుషోత్తంరాజు, ఉపాధ్యాయులు వై.వెంకట్రామిరెడ్డి, సీతాకుమారి పాల్గొన్నారు.

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 28: పట్టణంలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం జరిగింది. ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ విద్యార్థులకు సైన్స్ ఆవశ్యకతను వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేఎంసీలో విజిలెన్స్ అధికారుల తనిఖీ

**రూ.40 లక్షలకు మించిన పనుల రికార్డుల పరిశీలన**

**మరికొన్ని రికార్డులను తీసుకెళ్లిన అధికారులు**

ఖమ్మం, ఫిబ్రవరి 28: వరంగల్ నుంచి వచ్చిన విజిలెన్స్ అధికారులు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బుధవారం తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ అదనపు ఎస్పీ బాలకోటి ఆధ్వర్యంలో వచ్చిన పలువురు అధికారులు.. కేఎంసీ ఇంజినీరింగ్ విభాగంలోని పలు ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. గడిచిన రెండేళ్ల నుంచి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన వివిధ రకాల పనుల్లో.. రూ.40 లక్షల విలువకు మించిన పనులపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదులు అందాయి. వాటి ఆధారంగా ఆ శాఖ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. పలు రకాల పనులకు సంబంధించిన వివరాలను ఇంజినీరింగ్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. కొన్ని రికార్డులను అక్కడే పరిశీలించగా.. మరికొన్ని రికార్డులను వెంట తీసుకొని వెళ్లారు. అయితే, కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేస్తున్నారనే విషయం తెలియగానే కార్యాలయంలోని పలు విభాగాల సిబ్బంది భయాందోళనలకు గురయ్యారు. కొందరైతే కార్యాలయం నుంచి బయటకు వెళ్లిపోయారు.

## పార్లమెంట్ కమిటీ సమావేశం

ఖమ్మం, ఫిబ్రవరి 27: పార్లమెంటరీ కమిటీ హాలులో కమిటీ చైర్మన్ సంతోష్‌కుమార్ గంగ్వార్ అధ్యక్షతన బుధవారం పార్లమెంటరీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాగ్ అంశాలతోపాటు మహానగర్ టెలికాం లిమిటెడ్ ఎస్టేట్ మేనేజ్‌మెంట్ తదితర కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు కమిటీ సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటివరకు జరిగిన అన్ని కమిటీ సమావేశాల్లోనూ ఎన్నో ముఖ్యఅంశాలపై చర్చించి కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేయగా ఆయా నివేదికలను పార్లమెంట్‌కు సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇది 17వ లోక్‌సభకు ఆఖరి పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సమావేశమని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్‌ను ఎంపీ నామా సన్మానించారు.

## సాధారణ ప్రసవాలపై దృష్టి సారించండి

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 28 : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాల్లో సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశించారు. బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో సాధారణ ప్రసవాల పెంపుపై ప్రభుత్వ, ప్రైవేటు గైనకాలజీ వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 56 ప్రైవేటు ఆసుపత్రుల్లో గత 2023వ సంవత్సరంలో 10,024 ప్రసవాలు జరుగగా వాటిల్లో 7,748(77.29 శాతం) సీ సెక్షన్ ఆపరేషన్లు, సాధారణ ప్రసవాలు కేవలం 2,315 మాత్రమే నమోదయ్యాయని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 80శాతం వరకు సీ సెక్షన్ ద్వారా ప్రసవాలు జరుగుతున్నాయని వెంటనే వాటిని నివారించేందుకు పకడ్బందీ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రుల్లో సాధారణ ప్రసవాల కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 12 ఆసుపత్రుల్లో సిజేరియన్లు ఎక్కువగా జరిగాయని, కారణాలు తెలపాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు, పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్ కిరణ్, ఆర్ఎంవో డాక్టర్ రాంబాబు, డాక్టర్ బాబూ రత్నాకర్, డాక్టర్ రాధిక పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వీపీ గౌతమ్

**సంక్షిప్తం**

### పరీక్ష సామగ్రి పంపిణీ

బోనకల్లు, ఫిబ్రవరి 28: మండలంలోని బోనకల్లు, చిరునోముల, బ్రాహ్మణపల్లి, కలకోట, ఆళ్లపాడు, మోటమర్రి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పరీక్ష సామగ్రి(ప్యాడ్లు, పెన్నులు, స్కేల్స్)ని భాగం సేవా ఫౌండేషన్ బాధ్యుడు భాగం రాకేష్ (ఎన్ఆర్ఐ) పంపించారు. వీటిని ఫౌండేషన్ సభ్యుడు భాగం రాధాకృష్ణ బుధవారం పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు భాగం పాపారావు, రాజేంద్రప్రసాద్, భాగం నాగేశ్వరరావు, గండమాల రాయప్ప, పారా వెంకటమోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### సస్పెన్షన్‌పై నిరసన

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 28: తమను సస్పెన్షకు వ్యతిరేకంగా మండలంలోని ఏదులాపురం సొసైటీ ఉద్యోగులు బుధవారం చిన్నతండాలోని కార్యాలయం ఎదుట మాజీ సీఈవో నర్సింహారావు ఆధ్వర్యంలో ప్లకార్డులతో మండుటెండలో నిరసన తెలిపారు. కో ఆపరేటివ్ చట్టం ప్రకారంగా తమపై సస్పెన్షన్‌ను ఆరు నెలల్లోపు ఎత్తివేయాల్సుందని నర్సింహారావు అన్నారు. కానీ, 30 నెలలు గడిచినా ఎత్తివేయకపోవడంతో ఆర్థికంగా-మానసికంగా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### అంగన్‌వాడీ కేంద్రానికి సామగ్రి వితరణ

వైరా టౌన్, ఫిబ్రవరి 28: సన్ రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా ఉపాధ్యక్షుడు ఏనుగు శివరాఘవ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆయన సోమవరం అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు, టేబుల్, మంచినీటి క్యాన్, ర్యాక్‌లు, చాపలను వితరణగా అందజేశారు. వాటిని ఎంపీవో ఏనుగు సురేష్‌బాబు చేతుల మీదుగా అంగన్‌వాడీ టీచర్‌కు అందించారు.

### పాముకాటుతో మహిళ మృతి

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 28: బుగ్గపాడుకు చెందిన మహదేవకు మారి(42) మంగళవారం మొక్కజొన్న తోటలో పనికి వెళ్లి పాము కాటు బారిన పడింది. గమనించిన తోటి కూలీలు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు ఆమెను సత్తుపల్లిలోని ఓ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మహదేవకుమారి బుధవారం మృతి చెందింది. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

### పాలేరు జలాశయ పాత కాలువ గేట్లు ఎత్తేందుకు రైతుల యత్నం

కూసుమంచి, ఫిబ్రవరి 28: ఖమ్మం జిల్లా కూసుమంచి మండల పరిధిలోని పాలేరు రిజర్వాయర్ వద్ద మంగళవారం రైతులు సాగునీటి కోసం ధర్నా చేపట్టి, అనధికారికంగా దిగువకు జలాలు వదిలిన సంగతి తెలిసిందే. ఇరిగేషన్ అధికారులు, పోలీసుల జోక్యంతో ఆ వివాదం ఇదే రోజు సద్దుమణిగింది. తాజాగా బుధవారం రాత్రి 10 గంటల సమయంలో తిరిగి రైతులు పాత కాలువ గేట్లు ఎత్తే ప్రయత్నం చేస్తున్నారని సమాచారం అందుకున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఇరిగేషన్‌శాఖ చీఫ్ ఇంజినీర్ విద్యాసాగర్, ఖమ్మం రూరల్ సీఐ రాజిరెడ్డి, ఇరిగేషన్ ఈఈలు అనన్య, వెంకటేశ్వర్లు, డీఈ మధు, డీటీ శ్రీనివాస్ ఘటనా స్థలానికి వచ్చారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఒకటి రెండు తడులకైనా ప్రభుత్వం జలాలు వదిలేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. అధికారులు రైతులకు నచ్చజెప్పి పాత కాలువ గేట్లు ఎత్తకుండా రైతులను వెనక్కి పంపించారు.

### విత్తనాల విక్రయాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 28: రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థకు సంబంధించిన విత్తనాలను విక్రయించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ సీడ్స్ మేనేజర్ భిక్షం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను విక్రయించేందుకు సీడ్ లైసెన్స్ కలిగి ఆసక్తి కలిగిన వారు తమ కార్యాలయంలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు. 9849908760ను సంప్రదించాలని సూచించారు.

## ప్రజలకు ఇబ్బందులు కలుగవద్దు: మంత్రి తుమ్మల

ఖమ్మం, ఫిబ్రవరి 28 : ఖమ్మం పట్టణంలో తన పర్యటనలో భాగంగా ట్రాఫిక్ ఆంక్ష లు విధించవద్దని, సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశించారు. బుధవారం నగరంలోని వీడీఓస్ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో మంత్రి మాట్లాడారు.

అధికారులకు ఆదేశాలు ఇస్తున్న మంత్రి తుమ్మల

సత్తుపల్లి రూరల్, ఫిబ్రవరి 28: బు